
www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 30 జులై 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు




రక్తదాన శిబిరం ఏర్పాటు



నెల్లూరు :బారాషాహిద్ దర్గా వద్ద రొట్టెల పండుగను పురస్కరించుకుని నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని కమిషనర్ వికాస్ మర్మత్ శనివారం ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ రక్తనిధి సంస్థల ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని దాతల నుంచి రక్తాన్ని సేకరించారు. కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 40 పడకల రక్తదాన శిబిరంలో దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని ప్రశంసించారు. రొట్టెల పండుగ జరిగే ఐదు రోజుల పాటు రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నామని, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని కోరారు. డి.ఎమ్.హెచ్.ఓ డాక్టర్ పెంచలయ్య, నగర పాలక సంస్థ కో ఆప్షన్ సభ్యురాలు మొబీన, వైద్యులు సింధూజ, శ్రావ్య, దిలీప్, రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు డాక్టర్‌జయసింహ, మధుసూధన్ రావు, భాస్కర్ రావు, మేనేజర్ ఇనాయతుల్లా ఉన్నారు.

ఆరంభం అదిరింది..!

రొట్టెల పండుగకు భారీగా జనం - అడుగడుగునా నిఘా నీడలో దర్గా



రొట్టెల పండుగ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎం. హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మతసామరస్యానికి ప్రతీకైన రొట్టెల పండుగ శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఐదు రోజులు జరిగే ఈ పండుగకు బారాషాహిద్ దర్గా, స్వర్ణాల చెరువు ముస్తాబైంది. ఎపితోపాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుతోపాటు విదేశాల నుంచి పెద్ద ఎత్తున తరలొచ్చారు. మొహర్రం సందర్భంగా ప్రతేడాది రొట్టెల పండుగ జరుగుతుంది. తొలి రోజే లక్షలాది మంది భక్తులు విచ్చేశారు.కలెక్టర్ ఎం. హరినారాయణన్ , ఎస్‌పి కె.తిరువలేశ్వరరెడ్డి, జెసి కూర్మానాధ్, మున్సిపల్ కమిషనర్ వికాస్ ఏర్పాట్లు పరిశీలించారు. అధికారికంగా శనివారం రొట్టెల పండుగ

రొట్టెల పండుగ శనివారం ఘనంగా ప్రారంభమైంది. ప్రతేడాది మొహర్రం నాడు ప్రారంభమై ఐదు రోజులు సాగే రొట్టెల పండుగకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. కలెక్టర్ ఎం. హరినారాయణన్ దర్గాను దర్శించి, ఏర్పాట్లు పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యమూ కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. తొలిరోజే వేలాది మంది భక్తులు తరలొచ్చారు. పోలీసు, రెవెన్యూ, విద్యుత్, ఆరోగ్య శాఖ, మున్సిపల్ అధికారులు సమన్వయంగా పనిచేస్తున్నారు. ఎపితోపాటు తమిళనాడు, కర్ణాటక, తెలంగాణతో పాటు విదేశాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలొచ్చారు.



తొలి రోజు భక్తులతో పోటెత్తిన స్వర్ణాల చెరువు తీరం



రొట్టెలు మార్చుకుంటున్న యాత్రికులు

ప్రారంభమైనా రెండు రోజుల నుంచి భక్తులతో బారాషాహిద్ దర్గా ప్రాంతం నిండిపోయింది. ప్రతేడాది మూడు రోజులు జరిగే ఈ పండుగను భక్తుల రద్దీ మేరకు ఐదు రోజులకు పొడిగించారు.క్యూ లైన్లు భక్తులతో నిండిపోయింది. విద్య, వైద్యం, గృహనిర్మాణం, ఉద్యోగం, విదేశీ ప్రయాణం, వివాహం, ఇలా అనేక రకాల రొట్టెలకు అధిక ప్రాధాన్యత కనిపించింది. నగర పాలకసంస్థ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. పోలీసులు అవుట్ పోస్ట్ ఏర్పాటు చేశారు. పలువురు చిన్నారులు తప్పిపోగా, పోలీసులు తల్లిదండ్రుల వద్దకు అప్పగించారు. క్యూ లైన్లోని భక్తులకు ఇబ్బందులు లేకుండా అందరికీ త్వరితగతిన దర్శనం అయ్యేలా చూడాలని, వారికి తాగునీటి సౌకర్యం కల్పించాలని కలెక్టర్ హరినారాయణన్ ఆదేశించారు. క్యూ లైన్లు సాఫీగా కొనసాగేలా, తోపులాటలకు ఆస్కారం లేకుండా పోలీస్ వారు చర్యలు తీసుకోవాలన్నారు. వద్దులు, వికలాంగుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వివిధ రకాల సేవలు అందించే మున్సిపల్ సిబ్బంది డ్రస్ కోడ్ పాటిస్తే సాధారణ ప్రజలు సులువుగా సేవలు పొందగలరన్నారు. పారిశుధ్యం విషయంలో ఎప్పటికప్పుడు రోడ్లను శుభ్రం చేయడం, నీటిని క్లోరినేషన్ చేయడం తదితర విషయాల్లో శ్రద్ధ వహించాలన్నారు. రాబోయే రోజుల్లో భక్తులు మరింతగా పెరిగే అవకాశం ఉన్నందున, అందుకనుగుణంగా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నారు. స్వర్ణాల చెరువులో భక్తులు స్నానాలు చేస్తుండడంతో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు. చెరువులో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. విద్యుత్, మున్సిపాలిటీ, రెవెన్యూ, పోలీస్, అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని కలెక్టర్ ఆదేశాలతో ఏర్పాట్లు చేశారు. వైద్య శిబిరాలు, మంచినీటి వసతి కల్పించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ స్థలాలు కేటాయించారు.నెల్లూరు నగరంలో హోటళ్లు, రూమ్స్ బిజీగా మారాయి. వచ్చే నెల 2 వతేదీ వరకు రొట్టెల పండుగ జరుగుతోంది.

నిఘా నీడలో దర్గా..!

రొట్టెల పండుగ సందర్భంగా పోలీసుల నిఘా నీడలో బారాషాహిద్ దర్గా ఉంది. స్వర్ణాల చెరువు భద్రత మధ్య ఉంది. పోలీసులు, గజ ఈతగాళ్లను ఉంచారు. లక్షలాది భక్తులు తరలివస్తుండడంతో అల్లరి మూకలు, రౌడీలు, దొంగలు, తాకిడి ఉండే అవకాశం ఉండడంతో దర్గా పరిసర ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ నుండి ఎప్పటికప్పుడు అధికారులు అనుక్షణం పరిశీలిస్తున్నారు. భక్తులకు దర్గా దర్శనానికి తోపులాట జరగకుండా పోలీసులు ఏర్పాట్లు చేశారు.

సాగుదారులకే భూహక్కు పత్రాలివ్వాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్



భూముల వివరాలు పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని ఇర్లపాడు రెవెన్యూ లో ఇస్కపల్లికి చెందిన బిసి, ఎస్‌సిలు సాగు చేసుకుంటున్న సిజెఎఫ్ఎస్ భూములపై హక్కును వారికే ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన సాగు దారులతో కలిసి శనివారం ఆయా భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సెంటు భూమి ఇవ్వాలంటే అధి కారులు సవాలక్ష ప్రశ్నలు వేస్తారని, అక్రమార్కులు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తుంటే ఉదాసీనంగా ఉన్నారన్నారు. ఇస్కపల్లిలో నిరు పేదలు 70ఎకరాల సిజెఎఫ్ఎస్ ప్రభుత్వ భూముల్లో మినుము, కంది, ఉలవ పంటలు పండించ కుంటున్నారు. పెత్తందారులు అధికారులపై ఒత్తిడి పెంచి పేదల సాగులోని సిజెఎఫ్ఎస్ భూములకు పట్టాలు సృష్టిం చారన్నారు. అలా కాకుండా 2007 సాగు చేస్తున్న పేదలకే భూహక్కు పత్రాలు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. భూ పోరాటంలో ఒడిదుడుకులు ఎదురవుతాయని అందరూ కలిసి సమిష్టిగా ఎదుర్కోవాలని ఆయన సూచించారు. గతంలో నెల్లూరు నగరంలో సిపిఎం అనేక పోరాటాలు చేసి 50వేల మందికి ఇళ్ల పట్టాలు ఇప్పించామన్నారు. గిరిజనుల సొసైటీ భూములను ప్రభుత్వం తీసుకోగా కోర్టుకు వెళ్లి పోరాటం చేసి వారికి నష్టపరిహారం ఇప్పించామని గుర్తు చేశారు. సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ ఇసుకపల్లిలో ఉన్న బీసీ, ఎస్సీ ఇతర పేదలు అధీనంలో దాదాపు 300 ఎకరాలు ప్రభుత్వభూమి ఉందన్నారు. ఆ భూములకు సంబంధించి వారికే హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, ఆత్మకూరు పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, ఆత్మకూర్ సిఐటియు మండల అధ్యక్షులు నాగయ్య, మర్రిపాడు మండల కార్యదర్శి రహంతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, ఐద్వా మండల కార్యదర్శి శ్యామలమ్మ, మండల రైతు సంఘం కార్యదర్శి సుధాకర్, మండల కమిటీ సభ్యులు తిరుపతి, సీనియర్ నాయకులు ఎం సూర్యనారాయణ పాల్గొన్నారు.

మణిపూర్‌లో దాడులను నివారించాలి

ప్రజాశక్తి-కందుకూరు :మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను నివారించాలని, అక్కడి జరిగిన హింసాత్మక చర్యలకు పాల్పడిన వారిని శిక్షించాలని కోరుతూ జె.డి.బి.ఎం టౌన్ బాప్టిస్టు చర్చి ఆధ్వర్యంలో శనివారం చర్చి సెంటర్లో కొవ్వొత్తులతో నిరసన జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫాస్టర్ గడ్డం జాన్ మాట్లాడారు. కార్యక్రమంలో మద్దాలి రమేష్, కొండేటి కరుణాకర్, వంగేవరపు జయకుమార్, చదలవాడ శ్యాం సుధాకర్, చదలవాడ కొండయ్య, స్త్రీల సమాజం ప్రతినిధులు పాల్గొని ప్లే కార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు.

ఓటరు జాబితా వెరిఫికేషన్

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపాలిటీలో జరుగుతున్న ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో వైసిపి నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో శనివారం పాల్గొన్నారు. బూత్ లెవెల్ ఆఫీసర్ సమక్షంలో ఓట్లు పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఓటరు జాబితాలో ఉన్న అవకతవకలు పై అభ్యంతరాలు తెలిపారు. కొత్త ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ డిఈ రామమూర్తి, సూపర్ వైజర్లు పర్యవేక్షించారు. జెసిఎస్ సచివాలయం కన్వీనర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లు, వైసిపి నాయకులు రేణమాల అయ్యన్న ,షేక్ రఫీ, షేక్.మహాబూబ్ బాషా , వి.శేఖర్, ఖాజా హుస్సేన్, షేక్.రహీం పాల్గొన్నారు.

ముస్లిములకు 'ఇంటూరి' శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు :మొహర్రం సందర్భంగా నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు శనివారం శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరులోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పలువురు ముస్లిం నాయకులు, నాగేశ్వరరావును కలిసి శాలువాతో సత్కరించారు. నాగేశ్వరావు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, పార్టీ నాయకులు షేక్ రూబీ, గౌస్ బాషా, షేక్ మున్నా, షేక్ ఫిరోజ్, షేక్ ఖలీల్, నాయబ్, కరిముల్లా, మా బాషా పాల్గొన్నారు.

విరాళం అందజేత




ప్రజాశక్తి-కందుకూరు :శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానం పునర్నిర్మాణంకోసం ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి, భక్తులు , పునర్నిర్మాణ కమిటీ వారి ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం త్వరలో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో మానుగుంట మహీధర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కొచ్చర్ల మహీధర్ బాబు, భార్య వెంకటరమణ, దేవస్థాన పునర్నిర్మాణం కోసం 25,116 విరాళమిచ్చారు. కరేటి సుబ్బారావు భార్య ఈశ్వరమ్మ పునర్నిర్మాణం కోసం 5,116 కానుకగా సమర్పించారు. ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి , మాదాల మాల్యాద్రి, యెనిమిరెడ్డి వెంక టరెడ్డి, మాల కొండయ్య, వల్లూరి కోటేశ్వరరావు, గోనుగుంట వేణు. పాల్గొన్నారు. ఎంఎల్ఎ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

నేడు టైలర్ల ఆత్మీయ సభ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టౌన్ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గ టైలర్స్ ఆత్మీయ సభ జరుగుతుందని పలువురు టైలర్లు వెల్లడించారు. ఆదివారం ఉదయం 10:30గంటల కు పామూరు రోడ్డు లోని తిరుమల ఫంక్షన్ హాల్ నందు టైలర్స్ ఆత్మీయ సభ జరుగుతుందన్నారు.

విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

జిజిహెచ్‌లో ఆర్ఒ ప్లాంట్లు ఏర్పాటు



ఆర్ఒ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపిలు

నెల్లూరు : ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగుల దాహార్తీ తీర్చేందుకు అవసరమైన 3 ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసే అవకాశాన్ని జిల్లా అధికారులు తనకు కల్పించడం తన అదష్టంగా భావిస్తున్నానని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వి పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మూడు ఆర్ఓ వాటర్ ప్లాంట్లను ఆయన ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ ఎం .హరి నారాయణన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుచేసి తాగునీరు అందించడం తన అదృష్టంగా బావిస్తున్నాన్నారు. వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు 110 ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశామని, అంతేకాకుండా వాటిని సక్రమంగా మెయింటెనెన్స్ కూడా చేస్తున్నామన్నారు. గతంలో ప్రభుత్వాసుపత్రికి అంబులెన్స్ ,కోవిడ్ సమయంలో పది లీటర్ల కాన్సన్ట్రేటర్లు 100 అందజేశామనిగుర్తు చేశారు. ఎంపి ఆదాల ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ అడిగిన వెంటనే ఫౌండేషన్ ద్వారా ఆర్ఒ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కలెక్టర్ ఎం హరి నారాయణన్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో సమస్యల పరిష్కారానికి అందరం సంయుక్తంగా కషి చేస్తున్నామన్నారు ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు ఎంపీ కి కతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జిజిహెచ్ సూపరిండెంట్ డా.సిద్దా నాయక్ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.జమున, ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్పర్సన్ సునంద, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

మొరాయించిన లిఫ్టు.. విపిఆర్ అసహనం

విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు ఆర్ఒ ప్లాంట్లను ప్రారంభించేందుకు జిజిహెచ్‌కి రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విచ్చేశారు. ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్ ఎం.హరినారాయణన్‌లతో కలిసి వాటర్ ప్రారంభించేందుకు లిఫ్టులో ఎక్కగా 4వ అంతస్థుకు వెళ్లి ఆగకుండా మళ్లీ కిందకు చేరింది. దీంతో ఆశ్చర్యానికి గురైన ప్రజాప్రతినిధులు, అధికారులు తేరుకోని మరో లిఫ్ట్‌లోకి మారి 4వ అంతస్థులోకి చేరుకున్నారు. దీనిపై వారు విపిఆర్ సూప రింటెండ్ డాక్టర్ సిద్ధానాయక్‌ను ప్రశ్నించడంతో సమాధానం చెప్పలేక నీళ్లు నమిలారు.

నెల్లూరు వైసిపి లోకసభ అభ్యర్థిగా 'వేమిరెడ్డి'..!

ప్రకటించిన ప్రభాకర్‌రెడ్డి -ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీకి సమాయత్తం



వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు వైసిపి లోకసభ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పోటీకి సిద్ధమయ్యారు. శనివారం స్వయంగా ఆయనే తాను నెల్లూరు లోకసభకు పోటీ చేస్తున్నానని ప్రకటించారు. ఇప్పటి వరకు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పోటీ చేస్తారా లేదా అనే అనుమానాలున్నాయి. దీనికి తెర దింపారు. వైసిపి నుంచి రాజ్యసభ సభ్యునుగా కొనసాగుతున్నారు. రాజకీయాల్లో సౌమ్యుడుగా, వైసిపికు పెద్దగా చెలామణి అవుతున్నారు. ఓ స్థాయి నేతలతో మాత్రమే ఆయన కలుస్తున్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తే ప్రజలందరితోనూ, నేతలు, కార్యకర్తలతో కలిసి మెలసి నడవాల్సి వస్తుంది.

నెల్లూరు ఎంపి (రాజ్యసభ) వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడానికి సమాయత్తమవుతున్నారు. నెల్లూరు లోకసభ సభ్యునిగా ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పార్టీని వీడిన వెంటనే ఆదాలను నెల్లూరు రూరల్ ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. ప్రస్తుతానికి ఆయన అక్కడ నుంచే పోటీ చేస్తారని తెలుస్తోంది. నెల్లూరు పార్లమెంట్ లోకసభకు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పోటీ చేస్తారని కొద్దిరోజులుగా ప్రచారం సాగుతోంది. ఇప్పటికే ముఖ్య మంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని పోటీచేయాలని కోరినట్లు తెలిసింది. తొలుత ఆయన విముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. జిల్లాలో వైసిపి ప్రస్తుతం గడ్డు పరిస్థితి ఎదుర్కొంటుంది. ముగ్గురు ఎంఎల్ఎలు పార్టీని వీడారు. ఇలాంటి సమయంలో పార్టీ బలోపేతం కావాలంటే, కొత్త బలం రావాలంటే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పోటీలో ఉండాలని వైసిపి అధిష్టానం నిర్ణయించింది. ఈ విషయాన్ని మూడు నెలల క్రితం " ప్రజాశక్తి" కథనం ఇచ్చింది. ప్రస్తుతం వైసిపి జిల్లా అధ్యక్షులుగా వేమిరెడ్డి ఉన్నారు. ముఖ్యమంత్రి కోరిక మేరకు ఆయన నెల్లూరు లోకసభ నుంచి పోటీ చేయడానికి సిద్ధమైనట్లు తెలిసింది. శనివారం నెల్లూరు నగరంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తాను 2024 ఎన్నికల్లో నెల్లూరు లోకసభ అభ్యర్థిగా పార్టీ తరపున పోటీచేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఇదే సమయంలో ఆదాల ప్రబాకర్‌రెడ్డి ఆయన వెంట ఉన్నారు. దీంతో వేమిరెడ్డి ప్రబాకర్‌రెడ్డి పోటీ ఖరారైంది. ఇప్పటి వరకు తమ అధికారిక కార్యక్రమాలు, ఇల్లు, కార్యాలయానికే పరిమితమైన ఆయన ఇక నుంచి ప్రజల మధ్య తిరగడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని నియోజక వర్గాల్లో తిరిగి ప్రజలను కలవాలని సిద్ధమైనట్లు తెలుస్తోంది. టిడిపి లోకసభ అభ్యర్థిగా ఎవరు ఉంటారనే ఆసక్తి ప్రజల్లో నెలకొంది. రాజకీయాల్లో ఎప్పుడు ఏదైనా జరగవచ్చు ఏం జరుగుతుందో చూడాలి.

బాలుడి మృతికి కారకులను శిక్షించాలి

రూ.25లక్షల నష్టపరిహారం చెల్లించాలి




పరామర్శిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మనుబోలు మండలం, మడమనూరు గ్రామం వడ్డి పాలెంలో నివాసముంటున్న వడ్డెర కుటుంబానికి చెందిన ఉప్పు చెంచు సాత్విక్ స్కూల్ బస్సు యాక్సిడెంట్‌లో మృతిచెందిన విషయం విధితమే. ఎపి వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్, చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు మృతుడి తల్లిదండ్రులను పరామర్శించారు. ఈసందర్భంగా గుంజి దయాకర్ మాట్లాడుతూ గూడూరు సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూలు బస్సు డ్రైవర్ సెల్ ఫోన్ చూసుకుంటూ నిర్లక్ష్యంగా స్పీడుగా బస్సు నడపడం వల్ల ముక్కు పచ్చులారని ఒకటిన్నర సంవత్సరం బాలుడు ఉప్పు చెంచు సాత్విక్ వారి ఇంటి ముందే కన్నవారి కళ్లముందే అతి దారుణముగా యాక్సిడెంట్ లో చనిపోయాడన్నారు. సంబంధిత పోలీసులు నిష్పాక్షపాతంగా విచారణ జరిపి యాక్సిడెంట్ చేసిన బస్సు డ్రైవర్ కు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సాయి విద్యానికేతన్ స్కూల్ యాజమాన్యం స్కూల్ బస్సు లకు క్లీనర్ లేకుండా స్కూల్ బస్సులను నడుపుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. స్కూలు గుర్తింపును రద్దు చేయాలని కలెక్టర్, డిఇఒలను ప్రభుత్వ ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు. స్కూల్ యాజమాన్యం ఉప్పు చెంచు సాత్విక్ తల్లిదండ్రులైన ఉప్పు చెంచురామయ్య, ఉప్పు లక్ష్మిలకు 25 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదే స్కూలులో చదువుతున్న విజయలక్ష్మి (ఎల్ కె జి), చక్రిత (ప్లే క్లాస్) సాత్విక్ సిస్టర్స్ కు ఉచితంగా ఎలాంటి ఫీజులు లేకుండా పదో తరగతి వరకు స్కూలు యాజమాన్యం విద్యాభ్యాసం నేర్పించాలని డిమాండ్ చేశారు. చేతివత్తుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలో పునరావతం కాకుండా ప్రయివేట్ స్కూళ్లలో ప్రభుత్వం పర్యవేక్షణ పూర్తిగా ఉండాలన్నారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం ఉన్నదా అధికారులను డిమాండ్ చేశారు. ప్రభుత్వం కూడా సాత్విక్ తల్లిదండ్రులకు ఆర్థిక సాయం అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వారి వెంట కెవిపిఎస్ మండల అధ్యక్షుడు భాస్కర్, వడ్డెర వత్తిదారులు ఉన్నారు.

పబ్లిక్ స్థలాలు ఆక్రమణ

పొజిషన్ సర్టిఫికెట్లు పొంది విక్రయాలు -పట్టించుకోని అధికారులు



పబ్లిక్ స్థలాల అక్రమణకు గురైన లే అవుట్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఇటీవల భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ భూములు, శ్మశానాలు ఆక్రమణలకు గురవుతున్నాయి.ప్రభుత్వ నిబం ధనల మేరకు ప్రజాప్రయోజనాల కోసం విడిచి పెట్టిన స్థలాలను కొందరు ఆక్రమించి అమ్మేసు కొంటున్నారు. వాటిని పరిరక్షించాల్సి అధికారులు అందుకు భిన్నంగా పొజిషన్ సర్టిఫి కేట్లు జారీ చేస్తున్నారు.

మండలంలోని వరిగొండ పంచాయతీ బి ట్-2 పరిధి (కాకుపల్లి)లోని కొన్ని లే అవుట్లలో పబ్లిక్ పర్పస్ కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారులు విడిచి పెట్టిన 10 శాతం భూములను అదే ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించి విక్రయిం చుకుంటున్నారు. ముత్తుకూరు రోడ్డులో కోట్ల రూపాయలు విలువ చేసే పోర్టు సిటీ లే అవుట్‌లోని పబ్లిక్ పర్పస్ స్థలాలను ఆక్రమించుకొని అమ్మేసినట్లు ఇటీవల గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. రియల్టర్ ఆ ప్రాంతంలోని 761, 762, 763 సర్వే నంబర్లలోని సుమారు 10 ఎకరాల్లో ప్లాట్లు సిద్ధం చేశారు. ఆ మేరకు పబ్లి క్ పర్పస్ కింద ఎకరా భూమిని వదిలి పెట్టారు. పబ్లిక్ పర్పస్ కింద పంచాయతీకి వదిలి పెట్టిన భూమిని కొందరు ఆక్రమించుకుని అమ్మేసుకున్నారు. ఆ ప్రాంతంలో ఎకరా భూమి ధర రూ. 3 కోట్లు పలుకుతోంది. అక్రమార్కుల నుంచి ముడుపులు ముట్టుతుండ డంతో వల్లనే అధికారులు ప ట్టించుకోవడం లేదన్న విమర్శ లు వినిపిస్తున్నాయి.జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పబ్లిక్ పర్పస్ స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బిటిఎ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి -నెల్లూరు

జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘం బిటిఎ 23వ ఆవిర్భావ దినోత్సవ వేడకలు ఘనంగా నిర్వహించారు. బిటిఎ జిల్లా అధ్యక్షులు ఎం.ఆర్. చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో బిటిఎ జెండాను వ్యవస్థాపకులు నూకలపాటి రమణయ్య ఆవిష్కరించారు. అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిటిఎ మాస పత్రి బహుజన ఉపాధ్యాయ ఆగష్టు పత్రిని ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా జైలర్ జి.వి.రమణ పాల్గొని మాట్లాడారు. ఇంకా బిటిఎ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కల్లగుంట మోహన్ రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లం వేణుగోపాల్ మాట్లాడారు. బిటిఎ రాష్ట్ర నాయకులు ఆదినారాయణ, మాల్యాద్రి,మేరీ స్టెల్లా,సంగా మహేంద్ర ఉన్నారు.

ముందస్తు పరీక్షలతో

కాలేయ వ్యాధులు నివారణ



ప్రజాశక్తి-నెల్లూరు

కాలేయ వ్యాధి సైలెంట్ కిల్లర్ అని, ఆ ప్రమాదాన్ని నివారించేందుకు ముందస్తు పరీక్షలే కీలకమని వైద్యశాల మెడికల్ సూపరింటిండెంట్ డాక్టర్ బి.హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం నారాయణ వైద్యశాలలోని సూపరింటిండెంట్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నారాయణహాస్పిటల్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగంలో ప్రత్యేక ప్యాకేజిలో లివర్ స్క్రీనింగ్ పరీక్షలు ఆగస్టు 1వ తేది నుంచి 31వ తేది వరకు తమ వైద్యశాలలో రాయితీలతో కూడిన వైద్యపరీక్షలు నిర్వహిస్తామన్నారు. డాక్టర్ ఫీజుతోపాటు రూ. 3600లు విలువ కలిగిన వైద్యపరీక్షలు (రక్తపరీక్షలు, హెచ్‌బి శాతం, అల్ట్రా స్కానింగ్,లివర్ పనివిధానం) రూ. 1500లకు నిర్వహిస్తామన్నారు. నారాయణ హాస్పిటల్ అందిస్తున్న ముందస్తు పరీక్షల ప్యాకేజిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నారాయణ హాస్పిటల్ మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ ఎం.జి శ్రీనివాస్ మాట్లాడుతూ లివర్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకునేందుకు లివర్ స్క్రీనింగ్ పరీక్షలు తప్పనిసరి అన్నారు. మద్యం తాగేవారు, ఎక్కువసేపు కూర్చునే వారు, ఒబేసిటీ, డయాబెటిస్, అధిక కొలెస్ట్రాల్, పిసిఒడి, హైపోథైరాయిడిజం, సిరోసిస్, హెపటైటిస్, ఫ్యాటి లివర్ వంటి కాలేయ వ్యాధులు నిర్ధారణ లేదా అనుమానం ఉన్నవారు, పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నారాయణ హాస్పిటల్ యాజమాన్యం ముందస్తు లివర్ స్క్రీనింగ్ పరీక్షల కోసం ఏర్పాటు చేసిన ఈ ప్యాకేజిని ఉపయోగించుకోవాలని కోరారు. హాస్పిటల్ డి.జి. ఎం మాట్లాడుతూ నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లోని గ్యాస్ట్రో ఎంటరాలజి విభాగంలో ఈ ప్రత్యేక ప్యాకేజీ అందుబాటులో ఉంటుందన్నారు.వివరాలకు 7331170063/9640100555 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

దర్శన ఏర్పాట్లు సులభతరం



ప్రజాశక్తి-నెల్లూరు

రొట్టెల పండుగకు వచ్చే భ్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సులభతరంగా, వేగంగా దర్శన ఏర్పాట్లు పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఎం హరినారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం నుంచి ప్రారంభమైన ప్రసిద్ధ రొట్టెల పండుగలో భక్తుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్, నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్‌తో కలసి పరిశీలించారు.క్యూ లైన్లోని భక్తులకు ఇబ్బందులు లేకుండా అందరికీ త్వరితగతిన దర్శనం అయ్యేలా చూడాలని, వారికి త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. క్యూ లైన్లు సాఫీగా కొనసాగేలా, తోపులాటలకు ఆస్కారం లేకుండా పోలీస్ వారు చర్యలు తీసు కోవాలన్నారు. వద్ధులు, వికలాంగుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వివిధ రకాల సేవలు అందించే మున్సిపల్ సిబ్బంది డ్రస్ కోడ్ పాటిస్తే సాధారణ ప్రజలు సులువుగా సేవలు పొందగలరన్నారు. పారిశుద్ధ్యం విషయంలో ఎప్పటికప్పుడు రోడ్లను శుభ్రం చేయడం, నీటిని క్లోరినేషన్ చేయడం తదితర విషయాల్లో శ్రద్ధ వహించాలన్నారు.ఉచిత మంచినీటి కేంద్రాలకు నిరంతరం నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరంతో పాటు ఇతర హాస్పిటల్స్ స్వచ్ఛంధంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక వైద్య శిబిరాల్లో భక్తులకు అవసరమైన మందులు, ప్రథమ చికిత్స, అంబులెన్స్ సౌకర్యం, ఇతర వైద్య సదుపాయాలను అందించేలా అన్ని జాగ్రత్తలు వహించాలని వారు సూచించారు. ట్రైనీ కలెక్టర్ విద్యాధరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డా పెంచలయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి నిర్మలాదేవి తదితరులు ఉన్నారు.

కోడూరులో 'జగనన్న సురక్ష'

తోటపల్లిగూడూరు : జగనన్న సురక్ష సర్వేలో మండలంలోని కోడూరు బిట్-2 ప్రథమ స్థానంలో నిలిచిందని డిఎల్డిఒ వసుమతి తెలిపారు. శనివారం మండలంలోని కోడూరులో జగనన్న సురక్ష జరిగింది. ఎంపిడిఒ కన్నం హేమల త పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వసు మతి పాల్గొన్నారు. ఇఒపిఆర్‌డి నారాయణరెడ్డి మాట్లాడారు. జెడ్‌పిటిసి శేషమ్మ, మండల పరిషత్ ఉపాధ్య క్షురాలు కంజినీలమ్మ, ఇసుక పాలెం ఎంపిటిసి రాయపు సీనయ్య, వైసీపీ నేతలు కోడూరు దిలీ ప్ రెడ్డి, మహాలక్ష్మి పురం పంచాయతీ సభ్యులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, సచివాలయ ఉన్నారు.

రోడ్డు మార్గం కల్పించాలని ఆందోళన

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి నుండి బండగానిపల్లి మార్గం ఘాట్‌రోడ్డు నిర్మించి కొండ కింద గ్రామ ప్రజలకు రోడ్డు మార్గం కల్పించాలని రైతు సంఘం ఎంపిటిసి కాకు విజయ ఆందోళన చేపట్టారు. శనివారం బిజ్జంపల్లి బిసి కాలనీ వాసులతో కలసి ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిటిసి కాకు విజయమ్మ రైతు సంఘ నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో అటవీశాఖ కొర్రీలతో ప్రభుత్వ భూమిని కేటాయించి ప్రతిపాదనలు పంపిన ఉన్నత అధికారులు నిర్లక్ష్యం కారణంగా రోడ్డు నిర్మాణం అసంపూర్తిగానే మిగిలిపోయిందని అన్నారు. పాలకుల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు. గ్రామాలకు వచ్చే అధికారులు రాజకీయ పార్టీ నాయకులను రోడ్డు సమస్యపై నిలదీయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.



దర్గాను సందర్శించిన చెంచలబాబు

ప్రజాశక్తి-ఉదయగిరి : స్వర్ణాల చెరువులో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచల బాబుయాదవ్ రొట్టెను అందుకున్నారు. శనివారం నెల్లూరులోని బారాషాహిద్ దర్గాను రొట్టె పండగ సందర్భంగా ఆయన దర్గాను సందర్శించి పవిత్ర స్వర్ణాల చెరువులో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ఈ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఈ రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని రాజధాని వస్తుందని పరిశ్రమలు ప్రాజెక్టులు వస్తాయని రాష్ట్ర అభివృద్ధి కావాలంటే మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం రొట్టెను పట్టి భక్తి శ్రద్ధలతో పవిత్రంగా జరుపుకొని తమ తమ మొక్కులను తీర్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. దుత్తలూరు మాజీ ఎంపిపి శ్రీకృష్ణ రవీంద్రబాబు, టిడిపి నాయకులు ఉడతా సుమన్ యాదవ్ పాల్గొన్నారు.

న్యాయం చేయండి సారూ..

ప్రజాశక్తి-కావలి : తనపై, తన కుతురుపై, తన తమ్ముడు నయాం దాడి చేసి గాయపరిచారని, నిందితుడిని శిక్షించి తనకు న్యాయం చేయాలని బాధితురాలు జమీలా తెలిపింది. ఈ సందర్భంగా పట్టణంలోని ఇస్లాంపేటకు చెందిన బాధితురాలు శనివారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడింది. రక్షణ కోసం 100కు డయల్ చేసినా, ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టినా, పోలీసులు స్పందించలేదని, తిరిగి తనపైనే కేసు పెడతానని ఒకటో పట్టణ సిఐ బెదిరించారని, బాధిత మహిళ జమీలా తెలిపింది. తనను కొట్టి, గాయపరిచిన నయాంకు వైసిపి మైనారిటీ నాయుకుడు అన్సర్ మద్దుతు ఇస్తే పోలీసులు ఆయన మాట వింటున్నారని తెలిపారు. తనకు ఇద్దరు తమ్ముళ్లు అని, అమ్మను పెద్ద తమ్ముడు ఇంట్లో ఉంటుండగా ఆమెను చూడకుండా తరిమేస్తే తాను తన అమ్మను తమ ఇంటికి తీసుకు వెళ్లి, 5 సంవత్సరాలుగా సాకుతున్నానన్నారు. అయితే నాలుగు రోజుల క్రితం తన చిన్న తమ్ముడు నయీమ్ ఊరి నుంచి వస్తే, తన భర్త చనిపోయి ఇబ్బందులలో ఉన్నానని, అమ్మను తీసుకు వెళ్లి నీవు చూసుకోవాలని అన్నందుకు, తనను కొట్టాడని అడ్డం వచ్చిన తన కూతురును కొట్టి వెళ్లి పోయాడన్నారు. పోలీసులు తనకు న్యాయం చేయాలని కోరింది.

గంగమ్మ తిరునాళ్లకు మాలేపాటి సహకారం

ప్రజాశక్తి-కావలి : మండలంలోని రుద్రకోట గ్రామంలో వెలసి ఉన్న గంగమ్మ తల్లి తిరునాళ్లు ఆగస్టు 4వ తేదీ నుండి జరుగుతున్న సందర్భంగా శనివారం ఆలయ కమిటీ వారు కావలి నియోజక వర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడును కావలిలోని అయన నివాసంలో కలిసి ఆహ్వానించారు. ఆహ్వానం మేరకు తప్పక వస్తానని వారికి మాలేపాటి హామీఇచ్చారు. మహోత్సవానికి అవసరమైన ఆర్థికసహాయాన్ని వారికి అందించారు. పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రుద్రకోట గ్రామ టిడిపి ముఖ్య నాయకులు దాసరి శ్రీనివాసులు, గ్రామ పార్టీ అధ్యక్షులు పేరం రవిబాబు, ఆలయ కమిటీ వారు శేఖర్ రెడ్డి, కోటారెడ్డి, డేగ బాలకృష్ణయ్య, డేగ శ్రీనివాసులు, కాకు శ్రీనివాసులు, చుక్కమురళి, కిన్నెర వెంకట్రావు, చల్లా యలమందయ్య, నాయకులున్నారు.

ఆదరణ కేంద్రంలో 'కాంద్ర' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలోని భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో శనివారం కాంద్ర సతీష్ నాయుడు జన్మదిన వేడుకల సందర్భంగా కేంద్రంలోని పిల్లలకు భోజనం ఏర్పాటు చేసి స్వీట్స్, కేక్ కటింగ్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరెక్టర్ కట్టిపల్లి. సింహాద్రి మాట్లాడుతూ కాంద్ర.సతీష్ నాయుడు ఆదరణ కేంద్రానికి శాశ్వత డోనర్‌గా ఉంటూ ఎల్లప్పుడూ ఆదరణ కేంద్రం అవసరాలు తీరుస్తున్న కాంద్రా.సతీష్ నాయుడు జన్మదిన వేడుకలు ఆదరణ కేంద్రంలో జరుపుకుంటున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో వ్యవస్థాపకురాలు కట్టిపల్లి.భవాని, ఆదరణ కేంద్రంలోని వారు, తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి వరికుంటపాడు : బైకును కారు ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం మండలంలోని రామాపురం వద్ద జాతీయరహదారిపై చోటుచేసుకుంది. వివరాల మేరకు.. ఉదయగిరి మండలం దాసరపల్లి గ్రామానికి చెందిన ఖాజామొహిద్దీన్ రామాపురంలో బత్తాకాయలు కోయిస్తున్నాడు. రామపురం నుండి తిమ్మారెడ్డిపల్లికి వెళ్లేందుకు జాతీయ రహదారి నుండి తన బైకును మలుపు తిప్పుతుండగా, మురళి అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో కారులో బెంగళూరు నుండి దర్శికి వెళ్తుండగా బైకును ఢీ కొట్టింది. దాంతో ఖాజామొమిద్దీన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. విషయం గమనించిన స్థానికులు క్షతగాత్రుడిని పామూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

17 మంది నిందితులు అరెస్ట్

- రూ.50లక్షల విలువైన గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని డిఎస్‌పి కార్యాలయంలో శనివారం డిఎస్‌పి ఎం.వెంకటరమణ ఆధ్వర్యంలో రూరల్ సిఐ రాజేష్ ఎస్ఐ సుమన్ సిబ్బందితో విలేకరుల సమావేశం నిర్వహించారు. డిఎస్‌పి మాట్లాడుతూ కావలి మండల పరిధిలో అక్రమంగా రవాణా చేస్తూ అమ్ముతున్న 100 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని, అబ్దుల్ సాజీద్, పి.అమర్నాథ్, మరో 17మందిని అరెస్టు చేసినట్లు, నజీర్, బబ్లు అనే ఇద్దరు నిందితులు పరారైనట్లు తెలిపారు. ఈ గంజాయి విలువ రూ.50లక్షలు ఉంటుందని తెలిపారు.

రెండు బైకులు ఢీ

- ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఎదురెదురుగా వస్తున్న మోటార్ బైకులు ఢీకొనడంతో ఓ బైక్ డ్రైవ్ చేస్తున్న వ్యక్తి ఎగిరి వెనకనే వస్తున్న లారీ వెనుక చక్రాల కింద పడడంతో అతని తల పగిలి అక్కడకక్కడే మృతి చెందిన ఘటన ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నారంపేట వద్ద అడ్డరోడ్డు వద్ద శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఆత్మకూరు ఎస్ఐ ముత్యాలరావు ఘటన స్థలాన్ని చేరుకుని గాయపడిన వారిని ఆత్మకూరు ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం నెల్లూరుకు తరలించారు. మృతుడు పిచ్చయ్యకు భార్య, నలుగురు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సిఎం సారూ.. మాట నిలబెట్టుకోండి

- ఎపి చెరకు రైతు సంఘం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు సుగర్ ఫ్యాక్టరీని తెరిపించి సహకార రంగంలో నడిపించాలని ఏపీ చెరకు రైతు సంఘం నాయకులు అన్నారు. శనివారం నెల్లూరు జిల్లా కోవూరు పట్టణంలోని సీతా పోలయ్య భవనంలో చెరకు రైతు సంఘం నాయకులు మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో బుచ్చిరెడ్డిపాలెంలో జరిగిన ఎన్నికల సభలో కోవూరు నియోజకవర్గం లోనే గాక జిల్లా రైతాంగానికి ఎంతో ఉపయోగకరంగా ఉండిన జిల్లాలోని ఏకైక ప్రభుత్వ రంగ, సంస్థ సహకార చక్కెర ఫ్యాక్టరీ, తెలుగుదేశం పార్టీ పుణ్యాన మూతపడిందన్నారు. దేవుడి దయతో మీ అందరి ఆశీస్సులతో నేను అధికారంలోకి రాగానే తెరిపించి నడుపుతానని సిఎం జగన్మోహన్‌రెడ్డి మాట ఇచ్చారు. నాలుగేళ్లపైన అయిందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకొని సహకార రంగంలో ఫ్యాక్టరీని తెరిపించి నడపకపోగా ఫ్యాక్టరీ ఆస్తులను చౌకగా రియల్ ఎస్టేటు దారులకు అప్పగించే చర్యలు తీసుకోవడం చాలా అన్యాయమన్నారు. సుదూర అప్పులు ఫ్యాక్టరీ స్థలం ఇచ్చి వారు ప్లాట్లు పెట్టి అమ్ముగా వచ్చిన డబ్బుతో ఫ్యాక్టరీ కార్మికులకు, ప్రభుత్వానికి చెల్లించి మిగిలిన బకాయిలు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నదని వార్త ఇటీవల బయటకు వచ్చిందన్నారు. తమ పార్టీకి చెందిన తాబేదారులకు రైతుల ఆస్తి అయిన ఫ్యాక్టరీని అప్పగించే ప్రయత్నిస్తుంద న్నారు. సహకార చట్టానికి విరుద్ధంగా, ఫ్యాక్టరీ షేరుదారులైన రైతులతో జనరల్ బాడీ సమావేశం జరిపి ఆమోదం తీసుకో కుండా దొడ్డి దారిన పర్సన్ ఇన్‌ఛార్జ్‌లతో, ఎండితో జనరల్ బాడీ నిర్వహించడమేమి న్యాయం? తగిన సమయం లేదని కుంటి సాకులు చెప్పి లిక్విడేటరును వేసి ఫ్యాక్టరీని అమ్మివేసే చర్యలు వెంటనే నిలుపు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 15 మండలాలలో రైతుల అభివృద్ధికి ఎంతో తోడ్పడే సీజన్లో ఫ్యాక్టరీ కళకళలాడుతూ ఉండేదన్నారు. పర్సన్ ఇన్‌ఛార్జిను, అవినీతి ఎం.డిలను వేసి ప్రభుత్వాలు ఫ్యాక్టరీ పీకనొక్కాయన్నారు. 12 నెలల సమయం ఇచ్చి ఫ్యాక్టరీని ప్రారంభిస్తే చెరుకు అందించగలమన్నారు. ఫ్యాక్టరీని నడుపుకోగలమని చెప్పారు. రైతులందరం ఏకమై, మన ఫ్యాక్టరీని రక్షించుకుందామని తెలిపారు. కార్యక్రమంలో గండవరపు శ్రీనివాసులు, పులిగండ్ల శ్రీరాములు, జొన్నల గడ్డ వెంకమరాజు, గండవరపు శేషయ్య, ఎస్‌కె బాబు, సుబ్బారావు, కాలేషా, చాన్ బాషా, తెలుగుదేశం మండల అధ్యక్షులు ఇంతామల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చెరకు రైతుసంఘం నాయకులు

రైతుల భూములు లాక్కోవడం బాధాకరం

న్యాయం చేయాలని వ్య.కా.సం, కౌలు రైతు సంఘాల డిమాండ్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రైతులను మోసం చేసి భూములు లాక్కోవడం బాధాకరమని ఎపి వ్య.కా.సం. జిల్లా కార్యదర్శి, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, గంటా లక్ష్మీపతిలు డిమాండ్ చేశారు. జాతీయ రహదారి 67 నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసిత రైతులకు 2013 భూసేకరణ చట్ట ప్రకారంగా నిర్వాసితులకు బహిరంగ మార్కెట్లో విలువను బట్టి నష్టపరిహారం చెల్లించాలి. చేజర్ల మండలం, నాగులేటూరు, ఏటూరు, నూతక్కి వారి కండ్రిగ, కలువాయి మండలం, గోపవరం, కనుపూరు పల్లి, చిన్న గోపవరం గ్రామాల్లో పర్యటించి రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బడా పారిశ్రామికవేత్తలకు పెట్టుబడుదారులకు వాళ్ల వ్యాపార అభివృద్ధి కోసం జాతీయ రహదారుల నిర్మాణం చేయడానికి ప్రభుత్వాలు పూనుకున్నాయన్నారు. వారి కోసంగా దేశానికి అన్నం పెడుతున్నటువంటి రైతుల నోట్లో మట్టి కొట్టి వారికి జీవనాధారమైన భూములను కారు చౌకగా లాక్కోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు రైతులకు 2013 భూ సేకరణ చట్టాన్ని అనుసరించి నష్టపరిహారం చెల్లించాలన్నారు. లేకపోతే ఎట్టి పరిస్థితుల్లో భూములు ఇచ్చే ప్రసక్తి లేదన్నారు. నిర్వాసిత రైతులతో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.



మాట్లాడుతున్న మంగళ పుల్లయ్య

31న ప్రజార్యాలీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మణిపూర్ ప్రజలకు మద్దతుగా మారణ హోమానికి నిరసనగా 31వ తేదీ సోమవారం సాయంత్రం మూడు గంటలకు ఆర్‌టిసి బస్టాండ్ నుండి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పౌర సమాఖ్య నాయకులు లక్కు కృష్ణ ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ ప్రజలకు శాంతి భద్రత కల్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మణిపూర్ ప్రజల మానప్రాణ హక్కులను మర్యాదలను కాపాడాలని తెలిపారు. బాధ్యతారహితంగా వ్యవహరించిన మణిపూర్ ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేయాలని డిమాండ్లతో 31వ తేదీ నినాదాలతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పౌర సమాఖ్య తరపున పిలుపునిస్తున్నామన్నారు.

ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

షెడ్యూల్ కులాల వర్గీకరణకు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ డిమాండ్ చేశారు. స్థానిక రాఘవేంద్ర కళ్యాణ మండపంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా ఇన్‌ఛార్జి సూరిపాక వాసుదేవరావు మాదిగ, ఎంఎస్‌పి జిల్లా కో కన్వీనర్ కోళ్లగట్ల రమేష్ మాదిగ, ఎంఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ అడుసుమిల్లి వేణు మాదిగ, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు తాటిపర్తి లక్ష్మయ్య మాదిగ, నియోజకవర్గంలోని మండలాల ఇన్‌ఛార్జులు, బొద్దుకూరి మహేష్ మాదిగ, ఎంఎంఎస్ సీనియర్ నాయకురాలు గంగపట్ల లక్ష్మమ్మ మాదిగ, సోంపల్లి హజరత్ మాదిగ, పోలూరి శ్రీనివాసులు మాదిగ, దుడ్డు రవి మాదిగ, గడ్డం ఆదినారాయణ మాదిగ, ఎంఇఎఫ్ నాయకులు పెంచలయ్య, నల్లిపోగు అంకయ్య, కుంటా మల్లికార్జున, వి.రమణమ్మ, ఉదయగిరి బాబు,పుల్లయ్య, పి.వెంగళరావు, చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

జనసేన పార్టీ కోవూరు నియోజకవర్గ సంరక్షకుడిగా గుడి హరికుమార్‌రెడ్డిని శనివారం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా గుడి హరికుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ మండలంతోపాటు సమానంగా మిగతా నాలుగు మండలాలలో కూడా పార్టీ బిలోపేతానకి కృషి చేస్తానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కోవూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై గళం విప్పుతామని తెలిపారు. జన సైనికులు ఏకధాటిగా నడుస్తూ కోవూరు నియోజకవర్గ సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసెన సీనియర్ నాయకులు గుండాల మాధవరెడ్డి, మోహన్‌రెడ్డి, షంషూట్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపలో ఆనందాన్ని చూస్తున్నాం..

- 'గడపగడప'లోఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి గడపలో ఆనందాన్ని చూస్తున్నామని, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఆశీర్వదిస్తున్నారని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎసిఎస్‌ఆర్ కాలనీ సచివాలయం పరిధిలో 19, 20 వార్డుల్లో ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ముమ్మరంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు అందజేసిన సంక్షేమ పథకాలను తెలిపే కరపత్రాలను వారికి అందజేశారు. అనంతరం వారిని ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు. వలంటీర్ల పనితీరు ఎలా ఉందంటూ అడిగి బాగా పనిచేస్తున్నారని చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు అనంతరాయనియేనికి చెందిన నలుగురు రైతులకు చెందిన గడ్డివాములు దగ్ధమై తీవ్రంగా నష్టపో యిన విషయం తెలుసుకున్న ఎంఎల్‌ఎ వారికి ఒక్కొక్కరికి రూ.10వేలు వంతున రూ.40వేలు ఆర్థిక సహాయం అందించారు. దాంతో బాధి తులు, నాయకులు ఎంఎల్‌ఎ మేకపాటికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రముఖ దర్గా శ్రీ సుల్తాన్ షాహిద్ దర్గాలో జరిగే గంధమహోత్సవంలో అన్నదాన కార్యక్రమానికి ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి రూ.50వేలు అందజేశారు. గంధ మహోత్సవ కమిటీ సభ్యులైన అబ్దుల్ రహీం, కలాం, ముజీబ్, మహబూబ్ బాష, సర్దార్, రిజ్వాన్, అబ్దుల్లాలకు రూ.50వేల చెక్కును అంద చేసి గంధమహోత్సవాన్ని వైభవంగా నిర్వహించాల న్నారు. గంధమహోత్సవం సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అన్నదాన కార్యక్రమానికి ఎంఎల్‌ఎ స్వంత నిధులు అందజేయడంపై కమిటీ సభ్యులు, నాయకులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్లు డాక్టర్ శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాపరెడ్డి, ఐ.వి. రమణారెడ్డి నోటి వినయ్‌కుమార్ రెడ్డి, కొండ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ కొండా స్వరూప రాణి, మహబూబ్ భాషా, పొడమేకల పెంచలయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి

'సంజీవని ఆరోగ్య రథం'పై హర్షం

ప్రజాశక్తి-కలిగిరి

నియోజకవర్గం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్న సంజీవని ఆరోగ్య రథంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 67వ రోజు "సంజీవని ఆరోగ్య రథం"ఉదయగిరి నియోజకవర్గం కలిగిరి మండలంలోని నర్సారెడ్డిపాలెం పోలేరమ్మగుడి వద్దకు వచ్చి అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీతో కూడిన వైద్య సేవలందించారు. 160 మంది గ్రామస్తులు డాక్టర్‌ను వివిధ ఆరోగ్య సమస్యలతో సంప్రదించారు. 115మంది కంటి చూపు సమస్యలకు చికిత్స తీసుకు న్నారు. వీరందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 92వ రోజు "అన్న క్యాంటీన్" ద్వారా 680మంది తమ ఆకలిని తీర్చుకొన్నారు. కార్యక్రమంలో దబ్బగుంట మాలకొండయ్య (బుజ్జయ్య), గంగపట్ల కొండయ్య మాజీసర్పంచ్, కోట మహేశ్వరరావు, కరవది బాబుల్ రెడ్డి, తోకల కొండారెడ్డి, ధనియంకుల లక్ష్మీరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.



4, 5, 6 తేదీల్లో శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా స్థాయి శిక్షణా తరగతులు ఆగస్టు 4,5,6 తేదీల్లో ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీధర్ గార్డెన్స్ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య తెలిపారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై శిక్షణా తరగతుల్లో చర్చించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తు పోరాటాలకు ఈ శిక్షణా తరగతులు వేదిక కానున్నాయన్నారు. కార్యక్రమంలో సిపిఐ ఆత్మకూరు నియోజకవర్గ కార్యదర్శి యామాల మధు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బలిచేపల్లి వెంకటేశ్వర్లు, మర్రిపాడు మండల కార్యదర్శి నారాయణ పాల్గొన్నారు.

అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

అక్రమంగా మట్టిని, ఇసుకను రవాణా చేస్తున్న వారిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి ధ్వజమెత్తారు. శనివారం మండలంలోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం మాట్లాడారు. గత కొన్ని రోజులుగా మండలంలో గంగపట్నం గ్రామంలో ఇసుక, మట్టి అక్రమ రావణ చెలరేగిపోవడంతో అందుకు సంబంధించిన ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలో వార్తలు వచ్చిన అధికారులు నిద్రమత్తులో ఉంటూ ఇసుక మట్టి అక్రమార్కులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమార్కులు దర్జాగా ఇసుక మట్టి అక్రమ రవాణా చేస్తుంటే మైనింగ్, రెవెన్యూ అధికారులు కళ్లు మూసుకొని ఉన్నారా అని ప్రశ్నించారు. గంగపట్నం నడిబొడ్డులో ఉన్న ఓ అక్రమ లేఔట్ కి పర్మిషన్స్ లేకుండా గిరిజనుల ఇళ్ల మధ్య నుండి ట్రాక్టర్లతో అక్రమ రవాణా చేస్తున్నారని, అలాగే ఈ రవాణా వల్ల గిరిజనులు, పిల్లలు యాక్సిడెంట్లుకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటరీ కార్య నిర్వాహక కార్యదర్శి చెంచు కిషోర్ బాబు, కొండూరు సుధాకర్ రెడ్డి, మునగాల రంగారావు, కృష్ణారెడ్డి, కొండూరు వెంకటరమణారెడ్డి, బొద్దుకూరు సుధీర్, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

బ్యారేజీ వద్ద యాత్రికుల సందడి

ప్రజాశక్తి-సంగం

బ్యారేజీ వద్ద రొట్టెల పండగ యాత్రికుల తాకిడి మొదలైంది. పక్క రాష్ట్రాల నుండి బస్సులలో యాత్రికులు సంగం బ్యారేజ్ వద్దకు చేరుకుంటున్నారు. సంగం బ్యారేజీ వద్ద లోతైన ప్రాంతాలను గుర్తిస్తూ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. సంగం బ్యారేజీను కావలి కాలువ, కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలువలను ఎస్ఐ నాగార్జున రెడ్డి సందర్శించారు. బ్యారేజీ వద్ద, కాలువలలో యాత్రికులు దిగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

జగనన్న కాలనీల్లో నాసిరకంగా నిర్మాణాలు

ప్రజాశక్తి-కావలి : జనసేన పార్టీ వ్యవస్థాపకులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు "ఫెయిల్యూర్ ఆఫ్ జగనన్న కాలనీ"తో జనసేన పార్టీ రాష్ట్రవ్యాప్తంగా జరుపుతున్న కార్యక్రమంలో భాగంగా కావలి ముసునూరులో శనివారం నూతనంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీని పరిశీలించారు. కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ నాయకులతో కలిసి నూతన నిర్మాణాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ముసునూరు వద్ద నిర్మిస్తున్న జగనన్న కాలనీ అంతా నాసిరకంగా నిర్మించబడుతుందని, అధికార పార్టీ నాయకులకే కాంట్రాక్టు పనులు అప్పజెప్పడంతో వాళ్ల ఇష్టానుసారంగా పనికిమాలిన మెటీరియల్ ఉపయోగించి కేవలం సొమ్ము చేసుకునేందుకు నాసిరకంగా ఇళ్ల నిర్మాణాలు నిర్మిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి కాంట్రాక్టర్లు చేస్తున్న అవినీతి నాసిరక నిర్మాణాలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. పార్టీ అధికార ప్రతినిధి మన్నెపల్లి రిశికేష్, టౌన్ అధ్యక్షుడు పోబ్బా సాయి విఠల్, కోఆర్డినేటర్ సుధీర్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్, నాగార్జున, ప్రవీణ్, నయీం, ఆది, మస్తాన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఫెయిల్యూర్ ఆఫ్ జగనన్న కాలనీ కార్యక్రమంలో భాగంగా శనివారం నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ జన సైనికులతో కలిసి బండారుపల్లి గ్రామంలోని జగనన్న ఇళ్ల కాలనీలను సందర్శించారు. జులై ప్రభుత్వ లెక్కల ప్రకారం, వీటిలో ఇప్పటి వరకు మొదలు కానివి 137, బేస్ లెవెల్ దిగువన ఉన్నవి 4271, బేస్ లెవెల్ వరకు పూర్తయినవి 435, రూఫ్ లెవెల్ 1, రూఫ్ కాంక్రీట్ 2 పేర్కొన్నారని తెలిపారు. ఈ లెక్కల ప్రకారం 99.9శాతం ఇంకా బేస్ లెవల్‌ను అధిగమించ లేదంటే పేదల ఇళ్లపై ప్రభుత్వం చిత్తశుద్ధి ఏపాటిదో చెప్పకనే చెప్పినట్లుందన్నారు.

టిడిపి ఇన్‌ఛార్జిగా చాపల మల్లి

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని 39వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జిగా ప్రళయకావేరి మల్లికార్జున (చాపల మల్లి)ను నియమిస్తున్నట్లు శనివారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ప్రకటించారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు తదితరుల సమక్షంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడిం చారు. పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేసి, రాబోయేరోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని మల్లికార్జున తెలిపారు. 39వ వార్డు అధ్యక్షులు తోట కళ్యాణ్, పార్టీ సభ్యులు బూసి రాజా, తురకా శ్రీనివాసులు, ఆకుల మస్తాన్ రావు, మనోజ్, నాగూర్, రామిశెట్టి కిషోర్, పి శీను, గొల్ల నారాయణ, కొల్లూరు అశ్విని, షేక్ మున్ని, కనియంపాటి చెన్నమ్మ, లక్ష్మి, సుజన, లీల, తదితరులు పాల్గొన్నారు.

యూనిట్ ఇన్‌ఛార్జులతో సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కార్యాలయంలో యూనిట్ ఇంఛార్జ్ లతో శనివారం రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీ కోసం పని చేసిన ఏ ఒక్కరినీ వదులుకోనని తెలిపారు. ప్రజలు టిడిపికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అందరం కలసి ఒక్క తాటిపైకి వచ్చి టిడిపిని గెలుపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు జెన్ని రమణయ్య, దొడ్డపనేని రాజా నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు కుడుమల చిరంజీవి, పఠాన్ సాబీర్ ఖాన్, నెల్లూరు మురళి, కంటే వెంకట సాయి బాబా, కనపర్తి గంగాధర్, మన్నేపల్లి రఘు, ఊరందూరు సురేంద్ర బాబు, మన్నెం పెంచలనాయుడు, అల్లా భక్షు, సారంగం గున్నయ్య, జలదంకి సుధాకర్, తదితరులున్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డి

మొహర్రం వేడుకల్లో మాలేపాటి

ప్రజాశక్తి-కావలి : మొహర్రం పర్వదినం సందర్భంగా శనివారం కావలి పట్టణ బిజిలి బజారులోని పీర్ల చావడి వద్ద జరిగిన పండుగ కార్యక్రమానికి కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు హాజరై ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయనతోపాటు పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట రమేష్, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పోతుగంటి శ్రీకాంత్, చవల రామకృష్ణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ రహీం, మన్సూర్, వెలుగు మోహన్, షేక్ షాకీర్, రియాజ్, నజీర్, జిలాని, జంషీర్, రఫీ, జున్ను, తదితరులున్నారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : మొహర్రం పండుగ 10 రోజున ఉదయగిరిలోని ఖాదరీయ ఆస్తానాలో శనివారం యౌమే ఆషురా ప్రార్థనలు నిర్వహించారు. ఆషఉరా దువా, ఖురాన్ పఠనం, ఖత్మే ఖురాన్, గీతాలాపనలు తదితర ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం షర్బత్, ప్రసాదాలు పంచారు. కార్యక్రమంలో ఖాదరీయ ఆస్థాన అధ్యక్షులు అహమద్ బాషా, మిఠాయిగిరి అహ్మద్, ఉస్మాన్ అలీ, నజీర్, బీజేపీ జిల్లా నాయకులు షాజహాన్, వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ ఎస్దాని ఉప సర్పంచ్ ముర్తుజ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కావలి : 'కాంద్ర యువ నేస్తం' వ్యవస్థాపకులు కాంద్ర సతీష్ నాయుడు జన్మదినోత్సవ సందర్భంగా శనివారం రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో 'కాంద్ర యువ నేస్తం' 'ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి, రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో "గిరిజన జాగృతి వేదిక" రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల వెంకటపతి మాట్లాడారు. అనంతరం రెడ్‌క్రాస్ ఛైర్మెన్ డి.రవిప్రకాష్ ముందుగా కాంద్ర సతీష్‌నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థల సలహాదారులు ఎం.మాలకొండారెడ్డి, కాంద్ర యువనేస్తం సభ్యులు పీట్ల ప్రత్యూష్ కుమార్, అభిషేక్, ప్రకాష్, కళ్యాణ్, వసంత్, రమేష్, శివ, లక్ష్మయ్య పాల్గొన్నారు.